Eenadu Dt- 13/04/18



# బరువు పరీక్ష!

అమీర్‌పేట నుంచి ఎల్‌బీనగర్ మార్గంలో లక్డీకాపూల్‌లో పూర్తయిన రైల్ ఓవర్ బ్రిడ్జిపై మెట్రో రైళ్లతో గురువారం లోడ్ టెస్ట్ నిర్వహించారు. ఖాళీ మెట్రోరైలు, ఇసుక బస్తాలతో నింపిన మెట్రో రైలు రెండింటినీ ఏకకాలంలో బ్రిడ్జిపై నిలిపి భారం తట్టుకుంటుందా లేదా అని పరీక్షిస్తున్నారు. గతంలోనూ భరత్‌నగర్, మెట్టుగూడ, ఒలిఫెంటా, బేగంపేట ఆర్వోబీలపైనా లోడ్ టెస్ట్ నిర్వహించారు. అదే మాదిరి ఇక్కడా చేస్తున్నారని మెట్రో వర్గాలు తెలిపాయి. అమీర్‌పేట నుంచి లక్డీకాపూల్ మార్గంలో విద్యుత్తు సదుపాయం అందుబాటులో లేకపోవడంతో డీజిల్ ఇంజిన్ షట్టర్ సాయంతో లక్డీకాపూల్ వరకు మెట్రోరైళ్లను తీసుకొచ్చారని చెప్పారు. – ఈనాడు, హైదరాబాద్